RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 197
గురువారం, జూలై 02, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## హైదరాబాద్ ట్రాఫిక్‌కు ఏఐ సిగ్నల్స్..

### సీఎం రేవంత్ రెడ్డితో అనలాగ్ సీఈఓ కీలక భేటీ



హైదరాబాద్, జులై 1: నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా అనలాగ్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అలెక్స్ కిప్‌మాన్ బుధవారం ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త ప్రాజెక్టులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్మార్ట్ సొల్యూషన్స్, నెక్స్ట్ జనరేషన్ ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ప్రధానంగా చర్చలు జరిపారు. నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ అన్నింటినీ ఏఐ సాంకేతికతతో అనుసంధానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్ వంటి వాహనాలకు ఎలాంటి ఆటంకం లేకుండా గ్రీన్ కారిడార్ వ్యవస్థను ఏఐ ద్వారా నియంత్రించే విధానంపై కూడా చర్చించారు. ట్రాఫిక్‌తో పాటూ నగరంలో సెన్సర్లు, రోబోటిక్స్ సాయంతో స్మార్ట్ సిటీ సేవలను విస్తరించాలని ఈ భేటీలో ప్రతిపాదనలు వచ్చాయి. నగరంలో ప్రధాన సమస్యలుగా ఉన్న తాగునీటి లీకేజీలను గుర్తించడం, అలాగే విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం వంటి వాటికి కూడా ఏఐ ఆధారిత పరిష్కారాలను వాడుకోనున్నారు. ఈ సరికొత్త ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అనలాగ్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థల మధ్య అధికారికంగా అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యంతో సంతరించుకోనుంది.

#### ఆదాయ సమీకరణపై సీరియస్‌గా

## ఫోకస్ పెట్టండి..

### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్, జులై 1: ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీ కరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఎవీణూ, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని సూచించారు. ఈరోజు(బుధవారం) ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్ధిదారుల జాబితాను డీబీటీ(ఐడీ)కి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర

## నువ్వేంటి మరి బూతుపతివా..?

### రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ రావు కౌంటర్



హైదరాబాద్: అరుంధతి సినిమాను ఎంతమంది చూ సిర్రు. ఆ పశుపతిని బంధించిర్రా. గట్లనే ఫాంహౌస్‌లో బంధించిన పశుపతిని. మళ్లీ గొలుసులు తెంచేది లేదంటూ మంగళవారం హైదరాబాద్‌లో రైతులతో నిర్వ హించిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అరుంధతి సినిమాలో రాక్షసుడిని ఎట్లయితే బూతుబంగ్లాలో వేసి బంధించినమో ఈ రాక్షసుడిని కూడా ఫాంహౌస్‌లో గొలుసులువేసి మా రైతులు బంధించిర్రని.. బయటకు రానిచ్చేదే లేదంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు తనదైన శైలిలో స్పందించారు. రేవంత్ రెడ్డి పిచ్చి పిచ్చి డైలాగులు కొడుతుంటడు. నిన్న కేసీఆర్‌ను పట్టుకొని పశుపతి అంటడు. నువ్వేంటి మరి బూతుపతివా..? నేపాల్‌లో హిందువులంతా పూజించే పశుపతి దేవాలయం ఉంటది. పశుపతినాథ్ అంటే పశువులను సమస్త జీవకోటి రాశులను కాపాడేటటువంటి శివుడికి ప్రతిరూపం. మరి కేసీఆర్ అంత అద్భుతంగా రైతులను, రైతుల చేతుల్లో ఉండే పాడి పశువులను అందరినీ కాపాడి రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసిండు. నువ్వు కేసీఆర్‌ను పట్టుకొని ప్రజలు హెచ్చరించారు.

## ఢిల్లీలో ఇజ్జత్ లేకపోతే ఎందుకు పోతున్నవ్..

### నువ్వు నడుపుతున్న రాష్ట్రాన్ని నువ్వే తిట్టడం ఏం దరిద్రం

### : కేటీఆర్



హైదరాబాద్: ఒక అల్పుడు.. స్టీ రామారావు చెప్పినట్టు ఒక అంగుష్ఠ మాత్రుడు.. ఒక తుచ్ఛుడు ఈ రోజు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం తెలంగాణ ప్రజల, ఈ రాష్ట్రం దురదృష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎంతటి అల్పుడైనా.. ఎంతటి తుచ్ఛుడైనా నిజానికి నేను దరిద్రుడిని అనే మెడలో బోర్డు వేసుకుని తిరుగడు. కానీ రేవంత్‌రెడ్డి స్పెషాలిటీ ఏంటంటే ఆయన మైకు మీదనే నోటికొచ్చినట్టు మాట్లాడు తుంటడన్నారు. దివాళా తీశాం.. దివాళా తీశాం.. ఒక్కసారి కాదిది. రెండున్నరేళ్లలో ఒకసారి తెలంగాణను ఎయిడ్స్ రోగి అంటడు. ఇంకోసారి క్యాన్సర్ పేషంట్ అంటడు.. దివాళా తీసిందని మాట్లాడిన దివాళాకోరు మాటలకైతే లెక్కనే లేదు. అది చూసిన తర్వాతనే బాధ అనిపించింది. వాస్తవమేంటంటే ఇంతటి భావదారిద్ర్యం బహుశా దేశచరిత్రలో ఏ ముఖ్యమంత్రిలో కూడా ఎన్నడూ చూసి ఉండం. మీ అదృష్టం బాగుంది.. జాక్‌పాట్ కొట్టారు. ప్రజలు మార్పు అని మీరు చెప్పిన డైలాగులు విశ్వసించారు. మీకు అవకాశం ఇచ్చారు. 30 నెలలు అయిపోయింది.. మీ పరిపాలనకు 50 శాతం మీకిచ్చిన అవకాశం అయిపోయింది.. ఇప్పటికైనా ప్రజలకు మీ ప్రభుత్వంలో మీరేం చేశారో నాలుగు మంచి మాటలు చెప్పండని కేటీఆర్ హితవు పలికారు. ఢిల్లీకి పోతే గౌరవం లేదని చెప్తడు..ప్రజలకు మీరిచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారు. లేదంటే ఒక జిల్లాకు పోతే ఆ జిల్లాకు మీరు చేసిన అభివృద్ధి.. మీ వల్ల జరిగిన మంచి పనులు అవి చెప్తారేమో అని చూస్తున్నం. కానీ ఇంత రాజకీయ భావదారిద్ర్యం, ఇంత విచిత్రమైన పరిస్థితి భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ నాయకుడు కూడా ఇలా ఉండడు.. ఎంతో మందిని చూశాం.. ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులను చూశాం.. కానీ ఎవరిలో కూడా ఇంతటి భావదారిద్ర్యం మేమైతే చూడలేదు. తింటున్న అన్నంలోనే మన్ను పోసుకున్నట్టు.. తింటున్న అన్నంలోనే ఉంచినట్టు నువ్వు నడుపుతున్న రాష్ట్రాన్నే తిట్టడం ఏం దరిద్రం. ప్రభుత్వానికి అధినేత, రాష్ట్రానికి ముఖ్యమంత్రి నువ్వు. ఇంకా ఎన్ని రోజులు ఆ విషం చిమ్మే పని లేదన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం విజయ్ లేఖ



తమిళనాడు : తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్.. ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తెచ్చిన 'వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ)'యాక్ట్, 2025లో కొన్ని సవరణలు చేయాలని సీఎం విజయ్ ఆ లేఖలో ప్రధానికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే గృహ నిర్మాణ పథకాలను కూడా ఈ కొత్త ఉపాధి హామీ చట్టం పరిధిలోకి తీసుకురావాలని కోరారు. వేతనాలు, అడ్మినిస్ట్రేషన్ ఖర్చులను కేంద్రం భరించాలని పేర్కొన్నారు. నిర్మాణ సామాగ్రి ఖర్చులను 75:25 నిష్పత్తిగా మార్చాలని చెప్పారు.
అలాగే ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును యథాతథంగా కొనసాగించాలని విజయ్ విజ్ఞప్తి చేశారు. ఈ కొత్త చట్టం ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలో పంటలు వేసే, కోసే 60 రోజుల పీక్ వ్యవసాయ సీజన్‌ను ముందుగానే ప్రకటించాలి. ఆ సమయంలో ఉపాధి పనులను నిలిపివేయాలి. అయితే, ఎల్‌నినో వంటి వాతావరణ మార్పుల వల్ల ఈ సీజన్లు మారుతుంటాయని సీఎం విజయ్ ఆ లేఖలో పేర్కొన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని ఆయా జిల్లాల కలెక్టర్లకే బదిలీ చేయాలని విజయ్ ఆ లేఖలో ప్రధానిని కోరారు.

## రాష్ట్ర అజెండా మారుస్తా

### : కవిత



హైదరాబాద్: రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు.

## "భారత్-పాక్ మధ్య శాంతి చర్చలు"..

### మోదీ, షరీఫ్‌లకు ఇరు దేశాల ప్రముఖుల పిలుపు!



పాకిస్థాన్: ఆపరేషన్ సిందూర్ జరిగి సంవత్సరం పూర్తయింది. పహల్గాం ఉగ్రదాడితో మొదలైన అగ్ని జ్వాలలు భారత్ – పాక్ మధ్య ఇంకా రగులుతూనే ఉన్నాయి. అయితే ఇప్పటికైనా ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పే ప్రయత్నం చేయాలని ప్రముఖులు కోరుకుంటున్నారు. ఈ మేరకు భారత్ పాకిస్థాన్‌కు చెందిన 117 మంది ప్రముఖులు ప్రధాని మోదీ, షెహబాజ్ షరీఫ్‌లకు బహిరంగ లేఖ రాశారు. ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయిలో దౌత్య సంబంధాలు పునరుద్ధరించాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ – పాకిస్థాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇరు దేశాల దౌత్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నెత్తురు, నీరు కలిసి ప్రవహించలేవు అనే వైఖరిని భారత్ కనబరుస్తోంది. దీంతో ఆపరేషన్ సిందూర్ చేపట్టడంతోపాటు సింధు జలాల ఒప్పందాన్ని సైతం నిలిపేసింది. అయితే ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పడానికి, సంబంధాలను తిరిగి గాడిన పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ – పాకిస్థాన్‌కు చెందిన 117 మంది ప్రముఖులు ఇరు దేశాల ప్రధాన మంత్రులు నరేంద్ర మోదీ, షెహబాజ్ షరీఫ్‌లకు బహిరంగ లేఖ రాశారు. భారత్ – పాక్ మధ్య శాంతి నెలకొల్పే విధంగా చర్చలు, ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణకు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

#### సోషల్ మీడియా దుర్వినియోగంపై

## పవన్ కళ్యాణ్ సీరియస్..



అమరావతి: వాక్ స్వాతంత్ర హక్కు ముసుగులో కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఉద్దేశపూర్వకంగా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ, కుటుంబ సభ్యులు, పిల్లలను సైతం లక్ష్యంగా చేసు కుని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై చట్టపరంగా కఠినంగా పని చేసేలా ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడి యా దుర్వినియోగంపై ఫిర్యాదుల కోసం డిప్యూటీ సీఎంవోలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే బీఎన్ఎస్ చట్టాల ప్రకారం శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా వీడియో సందేశం విడుదల చేశారు. "వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. ఆ హక్కును మేము గౌరవిస్తాం. సోషల్ మీడియా రోజువారీ జీవితంలో భాగమైపోయింది. అభిప్రాయాలు తెలిపేందుకు, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడానికి, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఇదో శక్తివంతమైన వేదిక. కానీ మనం గుర్తించుకోవాల్సింది ఏమిటంటే.. భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది అపరిమితమైన హక్కు కాదు. దానికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒకరి హక్కులను ఉల్లంఘించే స్థాయికి వెళ్లినప్పుడు చట్టపరమైన పరిణామాలు తప్పవు. రాజ్యాంగం ప్రకారం దేశ సమగ్రత, జాతీయ భద్రత, ప్రజా శాంతి, మర్యాద, నైతిక విలువలు, నేరాలకు దీనికి పరిమితులు ఉన్నాయి.

# చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా లయనిస్టిక్ నూతన సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు ప్రారంభం





?చేగుంట, జూలై 01 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం, చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయనిస్టిక్ నూతన సంవత్సరం మొదటి రోజునుపురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలో భారీ ఎత్తున వినూత్న సేవా కార్యక్రమాలను నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు ఒకే రోజున జాతీయ డాక్టర్ల దినోత్సవం, చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం లను పురస్కరించుకుని పలువురు ప్రముఖులను గౌరవించారు. సమాజ శ్రేయస్సుకై క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, ఉచిత మధుమేహ పరీక్షల శిబిరం, దంత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే పేదలకు గొడుగుల పంపిణీ, దుప్పట్ల పంపిణీ, ఆకలి నిర్మూలనలో భాగంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సేవా కార్యక్రమాలలో చేగుంట లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎల్ ఎన్ రజనకు రామచంద్రం, సెక్రటరీ ఎల్ ఎన్ బుర్కా నాగరాజు, ట్రెజరర్ ఎల్ ఎన్ దుర్గం అనిల్ కుమార్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ వెటర్నరీ ఇంచార్జ్ ఎల్ ఎన్ ద్యావ లింగమూర్తి, డిస్ట్రిక్ట్ సెక్రటరీ హెల్త్ ఇన్చార్జ్ ఎల్ ఎన్ ఆకుల సుఖేందర్, జోన్ చైర్‌పర్సన్ ఎల్ ఎన్ . గార్డస్ మనోహర్ రావు, క్లబ్ డైరెక్టర్లు ఎల్ ఎన్ . ఒంటరి రామిరెడ్డి, ఎల్ ఎన్. స్వర్గం సిద్ధిరాములు, ఎల్ ఎన్. చౌడం నర్సింలు, లయన్ సభ్యులు ఎల్ ఎన్ ఆకుల సంజీవ్, ఎల్ ఎన్. న్యాలపల్లి సతీష్, ఎల్ ఎన్. డాక్టర్ ఆదెపు జ్ఞానేశ్వర్, ఎల్ ఎన్. తాటికొండ రవి, నూతన సభ్యుడు ఎల్ ఎన్. విజయ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ లో డిస్టిక్ సెక్రటరీ గా ఎన్నికైన ఆకుల సుఖేందర్



**చేగుంట జులై 01 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చేగుంట గ్రామానికి చెందిన ఆకుల సుఖేందర్ ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ లో భాగమైన 320 డి క్యాబినెట్ లో చేగుంట లయన్స్ క్లబ్ నుండి లయన్ ఆకుల సుఖేందర్ ను డిస్ట్రిక్ట్ సెక్రటరీ గా మెగా హెల్త్ క్యాంప్స్ ఇంచార్జిగా డిస్టిక్ గవర్నర్ లయన్ విజయలక్ష్మి కొంపల్లిలో నీ నిమ్మల గార్డెన్ లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ విజయలక్ష్మి,ఫస్ట్ వీజీ నరసింహరాజు, సెకండ్ వీజీ పద్మావతి, మర్రి ప్రవీణ్,శ్రీధర్, రామ చంద్రం,నరసింహులు, లింగమూర్తి, స్వర్గంసిద్ధిర ములు ,మనోహర్, రామద్రం, శంభుని శ్రీనివాస్, నర్సింహారెడ్డి, నాగరాజు, సంజీవ్ తదితరులు.

# బోనాల కొండపూర్‌లో ఎమ్మార్పీఎస్ 'గో టూ విలేజ్' గద్దెకు శంకుస్థాపన చేసిన రామస్వామి మాదిగ



**చేగుంట,జులై 01 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం, మహాజన మార్గదర్శి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేగుంట మండలంలోని బోనాల కొండపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి 08:00 గంటల నుండి 09:45 గంటల వరకు ఎమ్మార్పీఎస్ ( ఎం ఆర్ పి ఎస్ ) 'గో టూ విలేజ్' (గ్రామాల్లోకి వెళ్దాం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు ఒ రుక్మాపూర్ ఉపసర్పంచ్, దళిత రత్న శ్రీ కొలుపుల రామస్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గద్దెకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూమాదిగ విద్యార్థినీ విద్యార్థులు చదువుల్లో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించాలని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో చదువుకున్న విద్యార్థులు, చదువు మధ్యలో మానేసిన వారు తిరిగి చదువుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్యం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గద్దెలను, కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ.. జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ మహాజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో బూత్ లెవల్ ఏజెంట్లదే కీలక పాత్ర: పటాన్‌చెరులో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి








**రామచంద్రపురం, జూలై 01(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బూత్ లెవల్ ఏజెంట్లకు (బి.ఎల్.ఏలకు) దిశానిర్దేశం చేశారు.రామచంద్రాపురంలోని బాలాజీ గార్డెన్స్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా ఖచ్చితత్వం చాలా ముఖ్యమని, క్షేత్రస్థాయిలో బి.ఎల్.ఏలు అప్రమత్తంగా ఉండి, ప్రతి అర్హులైన ఓటరు నమోదును పర్యవేక్షించాలని కోరారు. ఫారం 6, 7, 8ల వినియోగం, ఓటర్ల వివరాల క్రమబద్ధీకరణలో పాటించాల్సిన ఎన్నికల సంఘం నిబంధనలను ఆయన వివరించారు.సదస్సులో పాల్గొన్న పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఈ ప్రక్రియలో బి.ఎల్.ఏలు పార్టీకి వెన్నెముక వంటివారని పేర్కొన్నారు. "ఏ ఒక్క అర్హుడైన ఓటరు పేరు జాబితా నుండి తొలగిపోకూడదు. అదేవిధంగా, అనర్హుల పేర్లు చేరకుండా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో వ్యవహరించాలి," అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ వెన్నెల, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ తదితర ముఖ్య నాయకులు మరియు భారీ సంఖ్యలో బి.ఎల్.ఏలు పాల్గొన్నారు.

# చేగుంట కేజీబీవీలో గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**?చేగుంట, జులై 01 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ ) లో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఎస్.ఓ శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలో ఇంగ్లీష్,నర్సింగ్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇంగ్లీష్ లెక్చరర్ పోస్టుకు ఎం.ఏ ఇంగ్లీష్ తో పాటు బిఈడి పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు.అలాగే నర్సింగ్ లెక్చరర్ పోస్టుకు బి.ఎస్సీ నర్సింగ్ అర్హత కలిగి ఉండాలని వివరించారు.అర్హత గల మహిళా అభ్యర్థులు ఈ నెల 1, 2 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర పూర్తి వివరాల కోసం 7660931789 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఎస్.ఓ శ్రీవాణి కోరారు.

# అమీన్‌పూర్‌లో వైభవంగా నూతన సంస్థల ప్రారంభోత్సవం: పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్







**అమీన్‌పూర్, జూలై 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని స్థానిక వ్యాపారులను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డి పేట, ఇక్రిశాట్ కాలనీ ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జెన్-జెడ్ బ్యాటరీ స్కూటీ' షోరూం మరియు 'పులావ్ హట్' హోటళ్లను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ కలిసి ప్రారంభించారు.

**పర్యావరణ హిత వాహనాలపై అవగాహన:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణ కోసం బ్యాటరీ వాహనాలను వాడటం శుభపరిణామం. కేంద్ర ప్రభుత్వం బ్యాటరీ వాహనాలపై అందిస్తున్న సబ్సిడీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. కొత్తగా ప్రారంభమైన ఈ బ్యాటరీ షోరూం అమీన్‌పూర్‌లో మంచి ఆదరణ పొందాలని, అలాగే పులావ్ హట్ హోటల్ నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

**వ్యాపార అభివృద్ధికి సహకారం:**

అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మరియు మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ ప్రాంతంలో ఇటువంటి ఆధునిక వ్యాపార సంస్థలు రావడం సంతోషకరమని, కొత్త సంస్థల పురోభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నందారం రమేష్ గౌడ్, కొల్లూరు గోపాల్, ఐలాపుర్ నరసింగరావు, మల్లేష్, యాజమాన్యం రమ్యరాజు, వివిధ పార్టీల నాయకులు, వ్యాపార ప్రముఖులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చికిత్స పొందుతు గృహిణి మృతి

## - భర్త పరిస్థితి విషమం



**పాపన్నపేట,జులై,1,(మెదక్ టుడే న్యూస్)**

పాము కాటు కు గురై న దంపతులు చికిత్స పొందుతు భార్య మృతి చెందాగా భర్త పరిస్థితి విషమం గా ఉన్న సంఘటన బుధవారం టేక్మాల్ మండల పరిధిలోని పాపన్నపేట పోలీస్టేషన్ పరిధిలోని బోడగట్టు గ్రామంలో చోటుచేసుకుంది. పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మల్లయ్య గారి కవిత(35) సంగమేష్ దంపతులు వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు అందరు కలిసి భోజనాలుముంగించుకుని ఇంటిలో నిద్రిస్తుండగా భార్యభర్తలు కవిత,సంగమేష్ లకు నల్ల కట్ల పాటు కాటు వేయడం తో కుటింబికుల కు సూచించడం తో కుటింబికులు వెంటనే పామును గుర్తించి కర్రల సహాయం తో అంతమొందించి. పాము కాటుకు గురైన ఇరువురిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారంఉదయం భార్య కవిత మృతి చెందగాభర్త సంగమేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపనట్లు కుటింబికులు తెలిపారు. ఈ విషయమై మృతురాలు మామ దుర్గయ్య పిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## జెన్-జెడ్ ఎలక్ట్రికల్ వాహనాల షోరూమ్‌ను ప్రారంభించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు





**అమీన్ పూర్, జూలై 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో ఎలక్ట్రికల్ వాహనాల పాత్ర కీలకమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణా రెడ్డి పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జెన్-జెడ్ బ్యాటరీ స్కూటీ' షోరూమ్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన షోరూమ్ అంతటా కలియ తిరిగి వాహనాల పనితీరును పరిశీలించారు. భవిష్యత్తు అంతా ఎలక్ట్రికల్ వాహనాలదే: ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. "ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఇంధన ధరల నుండి సామాన్యులకు ఉపశమనం కలిగించడంలో ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెట్రోల్, డీజిల్ వాహనాలకు ప్రత్యామ్నాయంగా ఈవీ వాహనాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఆధునిక సాంకేతికతతో, మంచి మైలేజీతో వస్తున్న జెన్-జెడ్ వంటి స్కూటీలు ప్రజలకు ఆర్థికంగానూ, పర్యావరణపరంగానూ ఎంతో మేలు చేస్తాయని" ఆయన అన్నారు. స్థానిక ప్రజలకు అందుబాటులో నాణ్యమైన సేవలు: షోరూమ్ నిర్వాహకులు రమ్య రాజు మాట్లాడుతూ, తమ షోరూమ్‌లో అత్యుత్తమ బ్యాటరీ సామర్థ్యం, ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన స్కూటీలను అందుబాటులో ఉంచామన్నారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో ఎక్కువ కాలం మన్నేలా వాహనాలను రూపొందించామని పేర్కొన్నారు. కృష్ణా రెడ్డి పేట, బీరంగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన ఎలక్ట్రికల్ వాహనాలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, జెన్-జెడ్ షోరూమ యాజమాన్యం రమ్య రాజు, మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్. క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు.

**మెదక్,జులై,1,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026( సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026)లో భాగంగా బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా. కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతగా మెలిగి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం దిశగా భాగస్వామ్యం కావాలన్నారు ఇంటి వద్దనే ఘన వ్యర్థాలు నాలుగు విభాగాలుగా వేరుచేసి గ్రామపంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని , సూచించారు. నాలుగు రకాల చెత్త తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త ప్రత్యేక జాగ్రత్త చెత్త గా వేరుచేసి ఇవ్వాలని ,తడి చెత్తకు ఆకుపచ్చ రంగు డస్ట్ బిన్, పొడిచేతకు బ్లూ కలర్ డస్ట్ బిన్, సానిటరీ చెత్తకు రెడ్ కలర్ డస్ట్ బిన్ మరియు ప్రత్యేక జాగ్రత్త చెత్తకు వాడా బ్లాక్ కలర్ డస్ట్ బిన్ లను వాడాలని తెలియజేయడం జరిగిందన్నారు.మెదక్ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు మరియు అన్ని గ్రామపంచాయతీలో, అన్ని గ్రామపంచాయతీ, మండల, డివిజన్ జిల్లా ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో, షాపుల్లో , పరిశ్రమల్లో డాబాల్లో హోటల్స్ లో రైల్వేస్టేషన్లో, బస్టాండ్లలో హాస్పటల్లో తప్పనిసరిగా చెత్తను నాలుగు రకాలుగా వేరుచేసి ఇవ్వాలని అధికారులకు మరియు ప్రైవేట్ యాజమాన్యాలకు, ప్రజలకు, మహిళా సంఘాలకు సూచించారు. తడిచిత్తలో భాగంగా మిగిలిన ఆహారము, వంటింటి చెత్త, కూరగాయలు, పండ్ల తొక్కలు, వాడిన పూలు ,మాంసము చెత్త మొదలగునవి ఉంటాయని ,వీటితో కంపోస్ట్ ఎరువు తయారు అవుతుందని తెలిపారు. పొడి చెత్తలో భాగంగా కాగితము ,అట్టపెట్టెలు ప్లాస్టిక్ వస్తువులు, లోహపు వస్తువులు, సీసాలు, రబ్బరు మొదలైనవి రీసైక్లింగ్ చేయగలిగినవి ఉంటాయని తెలిపారు. సానిటరీ వేస్ట్ లో భాగంగా డైపర్లు, సానిటరీ ప్యాడ్స్, నాప్కిన్లు, కండోమ్స్ మొదలైనవి ఉంటాయి ఉంటాయని, వీటిని సపరేటుగా తీసుకొని ఇన్సులిరేటర్స్ యంత్రంలో పెట్టి డిస్పోజ్ చేస్తారని తెలిపారు. ప్రత్యేక జాగ్రత్త చెత్త అనగా పెయింటింగ్ డబ్బాలు, బల్బులు, పురుగుమందుల డబ్బాలు, టాబ్లెట్స్ గడువు ముగిసిన మందులు, మెడికల్ వ్యర్థాలు మొదలనే ఉంటాయి, ఎలక్ట్రానిక్ వేస్ట్ ఉంటాయని వీటిని గుర్తింపు కలిగిన రీసైక్లింగ్ డీలర్లకు పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నాలుగు రకాల చెత్తను తీసుకొనుటకు ట్రాక్టర్లో నాలుగు రకాల పెద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా సర్పంచులు, వార్డు మెంబర్లు లీడ్ ఫెసిలిటేటర్స్ గా గ్రామంలో ప్రతి ఒక్కరికి దీనిపైన ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. బల్క్ వేస్ట్ జనరేటర్స్ తప్పకుండా ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ పాటించాలని తెలియజేశారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ,అడిషనల్ కలెక్టర్ నగేష్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ జిల్లా పరిషత్ సిఈ ఓ ఎల్లయ్య ,డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిఆర్వో అంబదాస్ రాజేశ్వర్ తాసిల్దారులు, డిఎస్పీలు, సిఐలు మరియు, ఎస్సైలు అధికారులు యొక్క అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సామూహిక రోగనిరోధక శక్తి టీకాలువల్లే సాధ్యం

**- టీకా నివారణ వ్యాధుల (వీపీడీ ) ముందస్తు నివారణపై సమావేశం**

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్**



**మెదక్,జులై,1,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**

బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ లో టీకా నివారణ వ్యాధుల (వీపీడీ ) ముందస్తు నివారణపై ప్రభుత్వ , ప్రైవేట్ విన్న పిల్లల వైద్యులు, ఫీజీషియన్స్ , చర్మవ్యాధి నిపుణులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్, జిల్లా వ్యాధుల నిఘా అధికారి డా. నవ్య, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. జయశ్రీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ టీకాల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. అని వ్యక్తిగత రోగ నిరోధకశక్తితో పాటు జనాభాలో అధిక శాతం మందికి టీకాలు వేసినప్పుడుసామూహిక రోగనిరోధక శక్తి (హర్డ్ ఇమ్యూనిటీ ) పెరగడం వల్ల వ్యాధులు నియంత్రణలో వుంటాయని, తెలిపారు. టీకాలు వేసుకోని వారికి వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం వున్నందున వారికి కూడా తక్షణమే టీకాలు వేయాలని తద్వారా వ్యాధులు ఒకరి నుండి ఒకరికి సోకకుండా నివారించవచ్చని, టీకాలు ప్రభావవంతంగా , సురక్షితంగా ఆరోగ్యాన్ని కాపాడుతాయని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చిన్న పిల్లలకు వెంటనే టీకాలు వేసి వారిని కాపాడాలని, వర్షాకాలంలో ముఖ్యంగా పిల్లలకు అంటు వ్యాధులు, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు వచ్చే అవకాశం వున్నందున క్రమం తప్పకుండా టీకాలు సిఫారస్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ తెలిపారు .ప్రోగ్రాం ఆఫీసర్ డా.నవ్య మాట్లాడుతూ ఎవరికైనా ఏ.ఎఫ్.పి (తీవ్రమైన ఫ్లాసిడ్ పక్షవాతం), ఎం.ఆర్ (మీజిల్స్, రుబెల్లా), డి.పి.టి (డిఫ్తీరియా, పెర్టుసిస్, నియోనాటల్ టెటానస్) మొదలైన వ్యాధులకు సంభందించిన లక్షణాలు కనిపించినచో టీకాల ద్వారా నివారించే కేసులను సకాలంలో చిన్న పిల్లల వైద్యులు, చర్మ వ్యాధి నిపుణులు, ఫిజీషియన్స్ గుర్తించి జిల్లా అధికారికి వెంటనే రిపోర్టులను పంపించాలని, తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.జయశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఏదైనా ఏ.ఈ.ఎఫ్.ఐ ( అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్యునైజేషన్)సంభవి ంచినట్లయితే వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలని,అనుమానిత ఏ.ఎఫ్.పి( అక్యూట్ ఫ్లాసిడ్ ప్యారాలసిస్) కేసులు, డి.పి.టి కేసులను గుర్తించినప్పుడు వెంటనే రిపోర్ట్ చేయాలని , ప్రతి సోమవారం హెచ్002 ఫారం ను క్రమం తప్పకుండా పంపించాలని, ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎపిడేమాలజిస్ట్ నవ్యప్రియ , ఐ.డి.ఎస్.పి. సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకత రెవిన్యూ పాలనే లక్ష్యంగా జవాబుదారితనంతో వ్యవహరించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్,జులై,1,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలు అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, రెవిన్యూ పాలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని . పట్టాదారు పాస్ పుస్తకాలు, నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారిగా భూ వివరాల ధృవీకరణ తదితర నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వ అవసరాలకు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణలో నిబంధనలు పాటిస్తూ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ పత్రాలు ఆధారంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బండి రమేశ్



**హైదరాబాద్, జూలై 1:** తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బండి రమేశ్, వైస్ చైర్మన్‌గా పరుచూరి మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వారు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ ద్వారా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చ్టసందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలతో అధిక లాభాలు

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్,జులై,1,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**

రామాయంపేట మండల కేంద్రంలో రైతులు శీలం బాల్ రెడ్డి , శీలం వెంకట్ పొలంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ రామాయంపేట, నిజాంపేట్ వ్యవసాయ అధికారరులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ , ప్రతినిధిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు , తదితరులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్నీ ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులందరూ డిమాండ్ ఉన్న పంటలపై మొగ్గు చూపాలని, అందులో ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేనివిధంగా చట్టం ద్వారా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఉందన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితిత పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ , అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడునన్నారు. ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాల పై రాయితీ సదుపాయం కల్పించబడునని,ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వచ్చుఅన్నారు.

ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 23,852 /- . ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 2,38,520/- ఆదాయం వచ్చు అని ,ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 2,00,000/- పొందవచ్చు. అని తెలిపారు.రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 కమ్ లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంపనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరువాత నియమ నిబందనల ప్రకారం 14 రోజులలోపు రైతు ఖతాకు డబ్బు జమ చేయబడుతుందనీ తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని దొంగల, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని కోరారు. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు ఎం /ఎస్ . లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగిదన్నారు. 9ఇ9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్ధతి (ట్రయింగులర్ మెథడ్ ) లో మొక్కలు నాటుకోవడం వలన ఒక్క ఎకరానికి 57 మొక్కలు వచ్చునని,అంతేకాకుండా మొదటి నాలుగు సంవత్సరాలు పంట రాని దశలో అంతర పంటల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చు. ఆయిల్ పామ్ పెట్టిన 5 సంవత్సరాల తర్వాత చాక్లెట్ తయారు చేసే పంట ఐన కోకో పంటను కానీ, వక్క పంటను కానీ నీడని తట్టుకొని పెరిగే పంటల సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చు అని అన్నారు. మెదక్ జిల్లాలో 2023-24 నుండి ఇప్పటి వరకు 1857 ఎకరాల సాగు అవ్వగా ఈ ఈ సంవత్సరం అనగా 2026-27 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినదన్నారు. ఇప్పటివరకు 533 ఎకరాలకి రైతులు సిద్ధం చేసుకోగా, అందులోనుండి 152 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెట్టడం జరిగిందనీ తెలిపారు.



# గీతం 17వ గ్రాడ్యుయేషన్ డే ఆగస్టు 1న

**పటాన్‌చెరు, జులై 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు తన విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక కీలక ఘట్టాన్ని సూచించే 17వ పట్టభద్రుల ప్రదానోత్సవం (గ్రాడ్యుయేషన్ డే)ను ఆగస్టు 1, 2026న (శనివారం) నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. 2025-26 విద్యా సంత్సరంలో అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ), పీహెచ్.డీ. కోర్సులను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు ఈ పట్టభద్రులు ప్రదానోత్సవంలో పాల్గొనడానికి అర్హులని తెలియ జేశారు. ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ వంటి వివిధ విభాగాలకు చెందిన పట్టభద్రులు తమ విద్యాపరమైన విజయాలను వేడుకగా జరుపుకోవడానికి ఈ కార్యక్రమం వేదిక కానుందన్నారు.



అర్హులైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి 2026, జూలై 3 నుంచి 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేర్ల నమోదు (రిజిస్ట్రేషన్), స్నాతకోత్సవానికి సంబంధించిన సమగ్ర వివరాలు, మార్గదర్శకాల కోసం విద్యార్థులు గీతం అధికారిక వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. గీతం.ఈను ను సందర్శించాలన్నారు. తమ వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాలలో తదుపరి దశను ప్రారంభించబోతున్న విద్యార్థులకు, యూనివర్సిటీ నాయకత్వం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రముఖ అతిథుల సమక్షంలో తమ విద్యాపరమైన విజయాలను గుర్తుచేసుకునే అవకాశాన్ని ఈ పట్టభద్రుల ప్రదానోత్సవం కల్పిస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెట్ట పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు




**చిట్యాల, జూలై 1 :**
చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో బుధవారం హైదరాబాద్ మెట్ట పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్', 'మేరా గావ్ మేరా గౌరవ్' కార్యక్రమాల్లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో క్రిడా శాస్త్రవేత్తలు డాక్టర్ ఘోష్, డాక్టర్ రవికాంత్ మరియు మండల వ్యవసాయ అధికారి పి. గిరిబాబు పాల్గొని, రసాయనిక ఎరువుల విచ్చలవిడి వాడకం వల్ల భూసారం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు తగ్గించి పెంట, పచ్చిరొట్టె ఎరువులను వాడాలి అని తెలిపారు. పత్తి వంటి పంటలకు బదులుగా కంది, పెసర, మినుము వంటి పప్పుధాన్యాలతో పంట మార్పిడి చేయాలి సూచించారు. నేలలో డి ఎ పి భాస్వరం నిల్వలు పెరిగాయని, డిఏపి తగ్గించి 'ఫాస్ఫేట్ సాల్యుబిలైజింగ్ బ్యాక్టీరియా' వాడాలని సూచించారు. సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డిఏపిలను వాడడం లాభదాయకమన్నారు. ?ఈ కార్యక్రమంలో పెద్ద కాపర్తి సర్పంచ్ , సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటన్ వెంకటేశం, ఏ ఈ ఓ శిల్ప మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# వడ్డెర కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు: జూలై 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వడ్డెర కాలనీలో నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం ఆయన స్థానిక మున్సిపల్ చైర్మన్ సుమలత, కమిషనర్ వెంకట కిషన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ మరియు స్థానిక కౌన్సిలర్లతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన ఎమ్మెల్యే, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సి.సి. రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణం, ఇంటి నంబర్ల కేటాయింపులో ఉన్న ఇబ్బందులను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన, మున్సిపల్ తరపున ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, అతి త్వరలోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కాలనీలో నూతనంగా నిర్మించిన మునీశ్వర ఆలయాన్ని సందర్శించి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 6వ వార్డు పరిధిలోని ఎస్.వి. హోమ్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండు, నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఆంజనేయులు, వెంకటేష్, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, గద్దె రాజు, నవీన్ రెడ్డి, లత, కో-ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, బాబా, బండ రాజు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా కళాజాత కార్యక్రమాలు:



**చిట్యాల, జూలై 1**
చిట్యాల మండల పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలలో బుధవారం కళాజాత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. చిట్యాల ?మండలంలోని వట్టిమర్తి, చిట్యాల, నేరడ, మరియు ఉరుమడ్ల గ్రామ పంచాయతీలలో కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలు గ్రామీణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పథకాలు, సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కళాజాత ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు చిట్యాల ఇంచార్జ్ ఎంపీడీవో మనోహర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ?ఈ కార్యక్రమాలలో నల్గొండ జిల్లా కళాజాత అధ్యక్షురాలు వేముల పుష్ప, స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వసురాం తండాలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం





**కొల్చారం జులై 1మెదక్ టుడే న్యూస్:**
మెదక్ జిల్లా కొల్చారం మండలం ?వసురాం తండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు సకాలంలో, మెరుగైన సేవలు అందించడంలో ఈ నూతన భవనం కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ?అధికారులు, ప్రజాప్రతినిధుల అధికారులు ప్రజలకు సేవలు సకాలంలో అందేలా చూడాలని, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని ఆమె ఆకాంక్షించారు. ?ఈ సందర్భంగా వసురాం తండా సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ?కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ నాయక్‌డిప్యూటీ తాసిల్దార్: నాగవర్ధన్? బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకట రాములు. ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్, రమేష్, పోతం శెట్టిపల్లి గౌరీ శంకర్, కరెంట్ రాజా గౌడ్, సోమ నర్సింలు, కన్నీబోయిన మహేష్. గ్రామ కమిటీ సభ్యులు: గ్రామ శాఖ అధ్యక్షుడు ఉసికే రాజు, ఉప సర్పంచ్ సురేష్, ఎల్లేశం, యూత్ అధ్యక్షుడు ఉసికే సుధాకర్ పాల్గొన్నారు.



# సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా:



**చిట్యాల జులై 1** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీ లకు అప్పజెప్ప వద్దని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటియు) చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై నగేష్ మాట్లాడారు. ఇన్సూరెన్సు కంపెనీలకు ఇచ్చిన జీవో 12 ను రద్దు చేసి, వెల్ఫేర్ బోర్డు ద్వారా నే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వమే అందించాలని కోరారు. కార్మికులకు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని , పెండింగ్ క్లైమ్స్ కి వెంటనే నిధులు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం చిట్యాల డిప్యూటీ తహశీల్దార్ విజయ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శి లు సుక్క నర్సింహా, వడ్డెపల్లి శంకర్, మండల నాయకులు చిర్రబోయిన గట్టయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు దోర్నాల సంజీవ, గూని రమేష్,ఇస్కిళ్ళ ఎల్లయ్య,జన్నాయకోడె సత్యనారాయణ,ఐతరాజు నర్సింహా,లడె రాములు, వడ్డెపల్లి నర్సింహా, దొడ్డి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..